www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
13 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## తీరొక్క పూల పండగ..
# బతుకమ్మ పండగ

**షాద్ నగర్,విశాలభారతి:** బతుకమ్మ అనగానే.. తెలంగాణ ప్రజలకు ఓ ప్రత్యేకమైన పండగ. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా- - - పూలను పూజించే పండగ ఒక్క తెలంగాణలో మాత్రమే కనిపిస్తోంది. తొమ్మిది రోజులపాటు ఈ పండగను చేసుకుంటారు. దేశంలో ఎన్నో పండుగలు ఉన్నాయి. ఇందులో సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసే వాటికి మనదేశంలో విశిష్ట స్థానం ఉంది. ఇక మన తెలంగాణ రాష్ట్రంలో

..మిగతా |62| లో



### టాయిలెట్లలో అవినీతి కంపు

- నెలకు నిర్వహణ ఖర్చు లక్షల్లో
- లేని టాయిలెట్లను ఉన్నట్లు చూపి లక్షల్లో వసూళ్లు
- ఉన్నతాధికారుల దృష్టికి అవతవకలు
- షోకాజ్ నోటీసులు జారీ చేసిన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.

3



### వ్యవసాయ భూమిలో గీతలు గీశారు.. అమ్మేశారు

- తప్పడు రికార్డుతో మోసం చేసేందుకు భారీ కుట్ర.
- పక్క పొలాల కబ్జాకు స్కెచ్

4



### అక్రమంగా డబ్బులు, మద్యం తరలించకుండా నిఘా ఉంచాలి

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అక్రమంగా డబ్బులు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య అన్నారు.

2



## తెలంగాణ అభివృద్ధి
# కాంగ్రెస్ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవినీతిని కక్కిస్తాము

బోడుప్పల్ పాదయాత్రలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం చేపట్టబోయే ఆరు గ్యారెంటీల అమలు పథకం ప్రచారంలో భాగంగా గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో 1,3,15 వ వార్డు లో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి ఎక్కడ చూసినా టిఆర్ఎస్

..మిగతా |2| లో



### కాంగ్రెస్‌లో చేరిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

ధికార బీఆర్ఎస్ పార్టీకి ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు

..మిగతా |3| లో



### అధికారంలో వస్తున్నాం..

- ఆరు గ్యారంటీ హామీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్నదని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతదని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి

..మిగతా |2| లో

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com






# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవినీతిని కక్కిస్తాము.
- బోడుప్పల్ పాదయాత్రలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం చేపట్టబోయే ఆరు గ్యారెంటీల అమలు పథకం ప్రచారంలో భాగంగా గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో 1,3,15 వ వార్డు లో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి ఎక్కడ చూసినా టిఆర్ఎస్ పాలకులు భూకబ్జాలు, అవినీతికి పాల్పడుతూ ప్రజలను అవస్థల పాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు,మహిళలు,యువకుల సంక్షేమానికై పథకాలు రూపొందించి రాష్ట్రంలోని పాలన తిరిగి గాడిన పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ s. c సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్,బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ,బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త,హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, సీనియర్ నాయుకులు బొమ్మక్ రమేష్,పోగుల వీర రెడ్డి,కుర్రి శివ శంకర్, దేవరకొండ వీరాచారి,తోటకూర అశోక్ యాదవ్,గీత రెడ్డి,హరినాథ్ రెడ్డి,పోగుల దిలీప్ రెడ్డి,తోటకూర రాజు యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,జ్ఞానేశ్వర్,రాపోలు ఉపేందర్,సింగిరెడ్డి రాజు రెడ్డి,రసాల కుమార్ యాదవ్,దుదేళ్ల రాజు ముదిరాజ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోటకూర రాజు యాదవ్,తోటకూర విజయ్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప,రాపోలు రామస్వామి,ఏ రాములు, చీరాల జంగయ్య,అమరేందర్ రెడ్డి అఫ్జల్,గణేష్ నాయక్,హరి కృష్ణ గౌడ్,రాపోలు రాము, చంటి,సూరి,అరవింద్,యూత్ నాయకులు సిలివేరి విజయ్ ,గడ్డం సాయి,జడిగే మహేష్,జడిగే వినోద్,భాస్కర్ రెడ్డి ,చంద్ర రెడ్డి,వినయ్,అరుణ్,సునీల్ పాల్గొన్నారు






# అధికారంలో వస్తున్నాం..

- ఆరు గ్యారంటీ హామీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్నదని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతదని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనిల్లో ఆయన పర్యటించారు. వందనపురి కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందనపురి కాలన భరత్ నగర్ కాలనీ, మల్లారెడ్డి కాలనీ, నల్లూరి హైట్స్, ఎస్ఎల్ఎన్ హోమ్స్ కాలనీలలో పర్యటించి కాలనీ వాసులతో సమావేశమైయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కౌన్సిలర్ లావణ్య శశిధర్, జనరల్ సెక్రెటరీలు రమేష్ యాదవ్, ఎండి సలీమ్, మహేష్, నాయకులు ప్రకాష్, మురళి, విజయ్, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, గోపాల్ రెడ్డి, భిక్షపతి, మల్లేష్, చుక్క రెడ్డి, అప్పారావు, బి శ్రీనివాస్, ఎల్లయ్య, సురేష్, లక్ష్మి కాంత్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టాయిలెట్లలో అవినీతి కంపు




GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
SHOWCAUSE NOTICE

| Sl. No. | Name of the Ward | No. of Toilets working as certified by AMOH -21 | No. of Toilets working as per field verification report of Ward Administrative Officers |
|---|---|---|---|
| 1 | 107 - Madhapur | 40 | 15 |
| 2 | 108 - Miyapur | [illegible] | 0 |
| 3 | 109 - Hafeezpet | 39 | 23 |
| 4 | 110 - Chandanagar | 59 | 31 |
| | Total | 138 | 69 |

Zonal Commissioner, Serilingampally Zone, GHMC

- నెలకు నిర్వహణ ఖర్చు లక్షల్లో
- లేని టాయిలెట్లను ఉన్నట్లు చూపి లక్షల్లో వసూళ్లు
- ఉన్నతాధికారుల దృష్టికి అవతవకలు
- షోకాజ్ నోటీసులు జారీ చేసిన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఇది వరకు గ్రేటర్ పరిధిలో అత్యవసరం అయి ప్రజలు మల మూత్రాలకు వెళ్ళాలంటే కేవలం బస్టాండు వద్ద తప్పితే మరేక్కడ మరుగుదొడ్లు అందుబాటులో ఉండేవి కావు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రేటర్ మునిపల్ సహకారంతో అవసరమైన చోట్ల పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. దాని నిర్వహణ బాధ్యతను జీహెచ్ఎంసీలోని (ఏఎంహెచ్ఓ)అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లకు అప్పగించింది.సదురు అధికారులు ఏజెన్సీల ద్వారా వాటి నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు.కాగా పబ్లిక్ టాయిలెట్లలోను అధికారులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు.లేని మరుగుదొడ్లు ఉన్నట్లు చూపిస్తూ నెలకు లక్షల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు. మరుగుదొడ్ల నిర్వహణ పేరుతో సంబంధిత అధికారి నెలకు లక్షల్లో బిల్లులు పెడుతున్న వ్యవహారం తాజాగా చందానగర్ సర్కిల్ 21 కార్యాలయంలో వెలుగు చూసింది.

**టాయిలెట్లు లేని వాటికి బిల్లులు**

శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ 21 పరిధిలో వివిధ ప్రాంతాల్లో 138 పబ్లిక్ టాయిలెట్ లను ఏర్పాటు చేశారు.వాటి నిర్వహణ కోసం ఏఎంహెచ్ ఓ డాక్టర్ కార్తీక్ నెల నెల బిల్లులు పెడుతున్నారు. ఆయన ధృవీకరించబడిన ప్రకారం మాదాపూర్ డివిజన్ లో 40, మియాపూర్ డివిజన్ లో 0, హాఫీజ్ పేట్ డివిజన్ లో 39, చందానగర్ డివిజన్ లో 59 మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని,మొత్తం 138 టాయిలెట్ల నిర్వహణను శ్రీ దుర్గా భవానీ ఏజెన్సీ చూస్తుందని అందుకు గాను సదరు ఏజెన్సీకి నిర్వహణ ఖర్చుల నిమిత్తం ప్రతీ నెల రూ.8,96,680 లక్షలను చెల్లిస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నారు.జూన్ నెలకు సంబంధించిన బిల్లుల కోసం ఒక నోట్ తయారు చేసి బిల్లులు విడుదల చేయాలంటూ ప్రతిపాదనలు పంపారు.

**లేనివాటికి ఉన్నట్లు పత్రాలు**

ఈ బిల్లుల వ్యవహారం పై అనుమానాలు తలెత్తడంతో ఉన్నతస్థాయి అధికారులు వీటిపై విచారణకు ఆదేశించారు.దీంతో మరుగుదొడ్ల ఏర్పాటుపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయి. మాదాపూర్ డివిజన్ లో 40కి గాను కేవలం 15, మియాపూర్ లో 0, హాఫీజ్ పేట్ లో 39 కి గాను 23, చందానగర్ లో 59 కి గాను 31 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని మొత్తంగా చందానగర్ సర్కిల్ 21 పరిధిలో 69 మరుగుదొడ్లు మాత్రమే ఉనికిలో ఉన్నాయని తెలుసుకున్నారు. మిగత 69 మరుగుదొడ్లు రికార్డుల్లో ఉన్నా క్షేత స్థాయిలో లేవని గుర్తించిన అధికారులు నోరెళ్ల బెట్టారు. ఇంత జరిగిన ఏఎంహెచ్ ఓ డాక్టర్ కార్తీక్ మాత్రం ప్రతీ నెల 138 మరుగుదొడ్ల నిర్వహణకు గాను ఒక్కో మరుగుదొడ్డికి నెలకు రూ. 6497 చొప్పున ప్రతీ నెల 8,96,680 బిల్లులో సగం అంటే రూ. 4,48,340 చొప్పున మొత్తం సొమ్మును తన ఖాతాలో వేసుకున్నట్లు తేలింది.

**అంతా అవినీతి మయం..**

చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని శానిటేషన్ సెక్షన్ పై చాలాకాలంగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇక్కడ ఏఎంహెచ్ ఓగా 2021 ఏప్రిల్ నెలలో విధుల్లో చేరిన కార్తీక్ పై మొదటి నుండి ఏదో ఓ ఆరోపణ వస్తూనే ఉంది. గతంలో ఓసారి శానిటేషన్ నిర్వహణ కోసం జీహెచ్ఎంసీ నుండి పలువురికి చెత్త ఆటోలు అందించారు.అయితే అలా ఇంటింటికి తిరిగి చెత్త సేకరించేందుకు కేటాయించిన ఆటోలతో ఆరుగురు లబ్ధిదారులు తమ సొంత ఊర్లకు వెళ్లిపోయారు.ఆ విషయం వారం రోజులకు గాని ఏఎంహెచ్ ఓ దృష్టికి రాలేదు. తీరా ఆలస్యంగా విషయం తెలుసుకున్న ఏఎంహెచ్ ఓ గత ఏడాది జూన్ లో చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆతర్వాత ఆ విషయంపై సంబంధిత అధికారి నుండి ఎలాంటి స్పందన లేదు.

**డాక్టర్ కార్తీక్ కు షోకాజ్ నోటీసు..**

డాక్టర్ కార్తీక్ వ్యవహార శైలి పై ఇటీవల అధికారుల తనిఖీల్లో నిజాలు తేటతెల్లమయ్యాయి. లేని మరుగుదొడ్లను ఉన్నట్లు చూపిస్తూ బిల్లులు పెడుతున్న ఆయనకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి షోకాజ్ నోటీసు జారీచేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం,బిల్లుల అవతవకలకు పాల్పడందుకు గాను వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. అయితే దీనిపై స్పందించేందుకు ఏఎంహెచ్ ఓ కార్తీక్ సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.



# కాంగ్రెస్‌లో చేరిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

**ఆయన సతీమణి లక్ష్మీప్రసన్న కూడా 'హస్తం' తీర్థం**

**ఎల్‌బీనగర్, విశాల భారతి:** అధికార బీఆర్ఎస్ పార్టీకి ఎల్బీనగర్ నియోజకవర్గంలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాంమోహన్ గౌడ్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాంమోహన్ గౌడ్ తో పాటు ఆయన సతీమణి, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న గౌడ్.. హస్తం తీర్థం పుచ్చుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్ చార్జిలు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రామ్ రెడ్డిలు రామ్మోహన్ వెంట ఉన్నారు. 2018 ఎన్నికల్లో రామ్మోహన్ గౌడ్ ఓడిపోగా.. ఈసారి ఆయనకు బీఆర్ఎస్ హైకమాండ్ టికెట్ ఇవ్వకుండా నిరాకరించిన విషయం తెలిసిందే.



# కరెంటు స్తంభాన్ని వెంటనే సరి చేయండి

**మూడు చింతలపల్లి, విశాలభారతి:** జగన్ గుడా నుండి కొల్తూరు వెళ్ళే దారిలో కరెంటు స్తంభం మొత్తం వంగిపోయి ప్రమాదకరంగా ఉంది. ఎవరైనా చూడకుండా వెళ్తే ప్రాణాలకు ప్రమాదంగా మరే స్థితిఉంది. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి స్తంభాన్ని సక్రమంగా నిలబెట్టాలని లేని ఎడల ఈ ప్రదేశంలో నిత్యం మేత మేయించడానికి ఎన్నో రకాల మూగజీవాలు సంచరిస్తూ ఉంటాయి. కానీ వాటిని కాచుకుంటూ వెళ్లే మనుషులకు గానీ ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు కళ్ళు తెరిచి ఇప్పటికైనా కరెంటు స్తంభాన్ని సక్రమంగా నిలబెట్టిలని స్థానికులు కోరుకుంటున్నారు.

# వాహనాల తనిఖీలో 13 లక్షల 50 వేల నగదు పట్టివేత




మేడిపల్లి,విశాలభారతి: నారపల్లి వద్ద వాహనాల తనిఖీలో బాగంగా అక్రమంగా తరలిస్తున్న 13 లక్షల 50 వేల రూపాయల నగదును కిషోర్, అనే వ్యక్తి నుండి వెంకటాద్రి టౌన్షిప్ వద్ద స్వాధీన పరచుకుని తదుపరి విచారణ నిమిత్తం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ వారికి అప్పగించడం జరిగింది. రాబోయే శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఒక వ్యక్తి యాభై వేల రూపాయల మించి నగదును కలిగి ఉన్నట్లయితే కచ్చితంగా ఆధారాలు చూపించాలి. లేనియెడల అట్టి నగదును జప్తు చేయడం జరుగుతుంది. అలాగే ఓటర్లను ప్రభావితం చేసే కానుకలు (చీరలు, కుక్కర్లు, వెండి బంగారు ఆభరణాలు, టోకెన్లు ) మరియు మరే ఇతర వస్తువులను అక్రమంగా కలిగిఉన్న కూడా అది ఎన్నికల నియమావళి కిందకే వస్తుంది. ముందస్తు సమాచారం ఇచ్చిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడమే కాకుండా అట్టి వారికి తగిన గుర్తింపు కూడా ఇవ్వడం జరుగుతుంది. సిబ్బందికి సహకరించండి - ఎన్నికలు సజావుగా జరిగేలా తోడ్పాటు అందించండని మేడిపల్లి ఇన్స్పెక్టర్ సైదులు తెలియజేశారు.

# బోడుప్పల్ అంబేద్కర్ నగర్ కాలనీలో జోరుగా చేరికలపర్వం





**కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న దాదాపు 400 మంది యువకులు.**

**బోడుప్పల్,విశాలభారతి:** గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేసిన మేడ్చల్ నియోజకవర్గం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక ఎక్కడి సమస్యలు అక్కడే అనే విధంగా తయారైందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కమిటీ కో చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన యువ నాయకులు జెన్నరాజు ఆధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ నగర్ కాలనీలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో దాదాపు నాలుగు వందల మంది యువకులు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబీసీ డిక్లరేషన్ కమిటీ కో చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓబిసి డిక్లరేషన్ కమిటీ కో చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమానికై కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే రూపొందించినది ఆరు గ్యారంటీల పథకాలని వీటిని ప్రజలకు స్పష్టంగా వివరించి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారమే ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్ కుమార్, తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,నర్సింగ్ రావు గుప్త,పోగుల వీరారెడ్డి, తోటకూర అశోక్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బీరప్ప,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్జల్,sc సెల్ అధ్యక్షులు కందుకూరి నవీన్, లీడర్ నర్సమ్మ మాల కిష్టయ్య బండ బీరప్ప దేవేందర్ కాలనీ ఫేస్ వన్ అధ్యక్షుడు దుప్పల్లి భగవాన్ దేవేందర్ నగర్ ఫేస్ టు అధ్యక్షుడు బైరి కొండ మల్లేష్ కేమిడి లక్ష్మయ్య జోగు మల్లయ్య ఆలేటి సిద్ధి లింగం ఏనుగ కుమార్ బోరెల్లి వెంకన్న దయ్యాల చిన్నం గణేష్ మహేష్ బడికే సోమేష్ కాటన్ స్వామి వేల్పుల మధు బైరి కొండ భూపాల్, దయ్యాల మహేష్,తదితరులు పాల్గొన్నారు

# అరాచక పాలనకు వ్యతిరేకంగా బతుకమ్మ ఆడుదాం



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ముందు విద్యార్థి నిరుద్యోగ అక్క చెల్లెళ్ళ బతుకమ్మ రాష్ట్ర సెక్రటరీ నల్ల లతవిశ్వజన్, ఓయూ అధ్యక్షులు మధుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ రాష్టం మొత్తం ఈ సారి బతుకమ్మ 10 సంవత్సరాలనుండి విద్య వ్యవస్థ పైన, నిరుద్యోగుల పైన జరిగిన అన్యాయలను రాష్టం మొత్తం వినిపించాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నర్సింహా మాట్లాడుతూ. ఉస్మానియా యూనివర్సిటీ ప్రారంభించిన ఈ విద్యార్థి నిరుద్యోగ బతుకమ్మ తెలంగాణ ఉద్యమం లాగా వ్యాపించాలని దాని నిరుద్యోగ అన్నలు సహకరించాలని మన శక్తి చూపించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రాష్ట సెక్రటరీ మాట్లాడుతూ తెలంగాణలోనీ ప్రతి ఇంటిలో ఉన్న ఆడపిల్లలు బాధ్యతగా ఒక సంస్కృతిక ఉద్యమంగా తీసుకొని మన తల్లి తండ్రులకు తెలియజేస్తూ బతుకమ్మ ఆశీర్వాదంతో మార్పు కోసం పని చేయాలి అని దాని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఎప్పుడు అండగా ఉంటూ రాష్టం మొత్తం విద్యార్థి నిరుద్యోగ బతుకమ్మ చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉస్మానియా పూర్వ విద్యార్థి భవాని రెడ్డి , సంగంరెడ్డి చందన పృథ్వీరాజ్,ఒకే టీవీ సీఈఓ శ్రావ్య ఉస్మానియా రిసర్చ్ స్కాలర్స్ పద్మ, కళ్యాణి, రాష్ట్ర కమిటీ వంశీ నాయక్, భాను ప్రకాష్, నవీన్, రవితేజ,ప్రవీణ్, పాల్గొన్నారు.



**ఇటీవలే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ గూటికి చేరిన మైనంపల్లి హనుమంతురావు కాంగ్రెస్ కార్యకర్తలను ఒక్కొక్కరిని కలుస్తున్నారు. అందులో భాగంగానే గురువారం డిసిసి సెక్రెటరీ సంతోష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. డిసిసి జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్ నరేష్ మరియు ఎం హెచ్ ఆర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.**

# విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేష్.**



షాద్ నగర్,విశాలభారతి: పార్లమెంట్ వచ్చే సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని మందకృష్ణ మాదిగ నిర్వహిస్తున్న విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేష్ కోరారు. గురువారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు నిర్వహించే మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు కేశంపేట మండలం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి పెంటనోళ్ల రవికుమార్ మాదిగ, కేశంపేట మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ, సంగెం గ్రామకమిటీ అధ్యక్షుడు కిష్టన్న మాదిగ,ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య మాదిగ,అర్జునయ్య, రామచంద్రయ్య,రమేష్,నర్సింలు,యాదయ్య పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# వ్యవసాయ భూమిలో గీతలు గీశారు .. అమ్మేశారు

- తప్పుడు రికార్డుతో మోసం చేసేందుకు భారీ కుట్ర.
- పక్క పొలాల కబ్జాకు స్కెచ్
- పబ్లిక్ పార్క్, రోడ్ల కబ్జాకు యత్నం
- అడ్డుకున్న మున్సిపల్ అధికారులు
- టీచర్స్ హౌసింగ్ సొసైటీ లో పాగా వేసేందుకు కొందరి యత్నం





**షాద్ నగర్,విశాలభారతి:** వ్యవసాయ భూమిలో గీతలు గీసి ప్లాట్లు చేసి 30 ఏళ్లకు ముందే వాటిని అమ్మేశారు. స్థలాలు కొన్న వారికి రిజిస్ట్రేషన్ సైతం చేశారు. అలా కొన్న వారు కొందరు గృహాలు నిర్మించుకోగా మరీ కొందరు ఖాళీ స్థలాలను అలాగే ఉంచుకున్నారు. అయితే రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు పేరు మారకపోవడం.. నూతన రెవెన్యూ రికార్డులో మళ్ళీ పాత పట్టదారు పేరు రావడంతో వారి వారసులు ఆ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని మంచి పన్నాగమే పన్నారు. భూమి అమ్మిన పట్టాదారు మరణించడంతో తెలివిగా వారి వారసులు సదరు భూమిని విరాసత్ చేయించుకున్నారు. అంతే కాదు ఏకంగా తమకు వచ్చిన పాస్ పుస్తకాలు తీసుకుని న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. దీంతో వారికి గౌరవ న్యాయ స్థానం ఇంజెక్షన్ ఆర్డర్ జారీ చేసింది. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు అమ్మిన పొలం సర్వే నెంబర్ లోని పక్క పొలాల్లో ఉన్న ప్లాట్లు, పబ్లిక్ పార్క్ లతో పాటు రోడ్లను చదును చేసి బౌండరీ ఎర్పాటు చేశారు. ఈ విషయాన్నీ తెలుసుకున్న ప్లాట్ల యజమానులు మున్సిపల్ అధికారులను ఆశ్రయిస్తే వెంటనే అక్కడకు చేరుకున్న సిబ్బంది బౌండరీ తొలగించారు. షాద్ నగర్ పట్టణంలో వెలుగు చూసిన ఈ విచిత్ర సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

**అసలేం జరిగింది...**

షాద్ నగర్ పట్టణ శివారులోని సర్వే నెంబర్ 235 , 236 లలో కన్యాకుమారి అనే పట్టాదారు 30 ఏళ్ల క్రితం తనకున్న 115 గుంటల వ్యవసాయ భూమిలో గీతలు గీసి ప్లాట్లను చేసింది. ఆమె వద్ద స్థలాలు కొన్నవారు ఇండ్లు నిర్మించుకుని ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారు. అయితే పట్టాదారు అమ్మిన భూమి ఆర్ఓఆర్ రికార్డులో తొలగించకపోవడంతో ప్లాట్ల అమ్మకాలు జరిగినా రెవెన్యూ రికార్డులో మాత్రం ఆమె పేరే నమోదై ఉంది. కాల క్రమేణా కన్యా కుమారి మరణించడంతో ఆమె వారసుడు ఆనంద్ బాబు తో పాటుగా కొంతమంది వ్యక్తులు ఎలాగైనా ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని అనుకున్నారు. వెంటనే విరాసత్ దరఖాస్తు ద్వారా తన పేరుపై రికార్డు మార్చు కున్నాడు. అంతే కాదు ఏకంగా తన కున్న రికార్డును తీసుకుని కోర్టును ఆశ్రయించి ఇంజెక్షన్ ఆర్డరు తీసుకున్నాడు. ఇదంతా బాగానే ఉంది రికార్డు తయారు చేసుకున్నాడు.. ఇంజెక్షన్ ఆర్డరు పొందాడు ఇప్పుడు ఏం చేద్దాం అని ఆలోచించిన సదరు వ్యక్తి అదే సర్వే నెంబర్ లో ఏర్పాటు చేసిన ఎల్ పి నెంబరు 67 / 92 ద్వారా చేసిన వెంచర్ లోనికి అక్రమంగా ప్రవేశించి అక్కడ ఉన్న ప్లాట్లను, పబ్లిక్ పార్క్, రోడ్లను చదువు చేసి చూట్టూ రాళ్ళు పాతుకున్నాడు. ఈ తతంగం గ్రహించిన ప్లాట్ల యజమానులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారి అక్కడకు చేరుకుని వాస్తవాలను పరిశీలించి పార్క్, రోడ్డు స్థలాలకు కలుపుతూ వేసిన రాళ్ళను తొలగించి ప్రజాపయోగంగా ఉన్న స్థలాలను ఎవరైనా అక్రమించాలని చూస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ భూమిపై కొందరు కన్నేశారని తెలిసిన ప్లాట్ల యజమానులు తమ రిజిస్టర్ డాక్యుమెంట్ల తో కోర్టును ఆశ్రయించి ఇంజెక్షన్ ఆర్డర్లను పొందారు. పెద్దలు అమ్మిన అస్తులు తప్పుదారి పాత రికార్డుల్లో తొలగించకుండా అలాగే ఉంటే ఇలాంటి వారు అదే సర్వే నెంబరు లలో ఖాళీగా ఉన్న స్తలాలను కబ్జా చేయాలని చూస్తున్నారని సదరు ప్లాట్ల యజమానులు వాపోతున్నారు.



# కాంగ్రెస్ వి అసత్య ఆరోపణలు

**బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి..**

**బోడుప్పల్ . విశాల భారతి**: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గురువారం బొమ్మకు బాలయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. కార్పొరేషన్ కు సంబంధించిన ప్రెస్ మీట్ లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని మేడ్చల్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఇది చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మీద మా మంత్రి, ఎమ్మెల్యే మీద చేస్తున్న అసత్య ప్రచారాలు, మాటలు మానుకోవాలని లేని యెడల తీవ్ర పరిమాణాలు చవిచూస్తారని ఘాటుగా స్పందించారు. మంద సంజీవరెడ్డి, మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా మా కేసీఆర్ వస్తాడని మేడ్చల్ మంత్రి, ఎమ్మెల్యేగా కూడా చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మేడ్చల్, బోడుప్పల్ ప్రజానీకం సహకరించాలని, సహకరిస్తారని రాబోయే ఎలక్షన్ లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఒకటే చెబుతున్నాం. మీరు మీ పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటే నిర్వహించుకోండి మేము అడ్డుపడడం లేదు కానీ, మా బిఆర్ఎస్ పార్టీ మీద లేనిపోని మాటలు అంటే ఊరుకోం ఒకటికి పది అని తీరుతాం అని అన్నారు. మేయర్ సామల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఖబర్దార్ మా బిఆర్ఎస్ పార్టీ జోలికి వస్తే పాతి బొంద పెడతాం మాటలు అదుపులో పెట్టుకోండి అని హెచ్చరించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల కృష్ణ, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, మాట్లాడుతూ, మేము ఒకటే చెబుతున్నాం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిల్లర రాజకీయాలు చేయకండి నికార్సైన నాయకులైతే మా జోలికి రావోద్దని మీ పార్టీ కార్యకలాపాలు మీరు చేసుకోండి మా పార్టీకి సంబంధించినవి మేము చేసుకుంటాం మళ్లీ అధికారంలోకి వచ్చేది ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్ యే మళ్లీ ఎమ్మెల్యే మా చామకూర మల్లారెడ్డి నే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల కృష్ణ, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి, మహేందర్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న, బిఆర్ఎస్ డివిజన్ ఇంచార్జ్ రేణుక రవికుమార్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బోడుప్పల్ మున్సిపల్ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ రిమాండ్ బాధాకరం

- ఓయూలో వినూత్న రీతిలో నిరసన
- కక్ష సాదింపు తగవు
- సీబీన్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు
- ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. పాపారావు
- గిరిజన సంఘం రాష్ట్ర విజేయందర్ పవర్
- ఓయూలో వినూత్న రీతిలో నిరసన




**సికింద్రాబాద్, విశాలభారతి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రిమాండ్ ను నిరసిస్తూ ఓయూలో గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల సెల్లర్ లో "న్యాయనికి సంకెళ్లు సిగ్గు సిగ్గు " అనే జైల్ ఉండి నమూనాలా నిరసన చంద్రబాబు నాయుడుకు మద్దతుగా చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఓయూ పరిశోధన విద్యార్థి (పీహెచ్డీ ),తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిధులు గా ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.పాపరవు, గిరిజన సంఘం రాష్ట్ర నేత విజయేందర్ పవర్, టీఎస్ జేఏసి నేత చప్పిడి. గోపయ్య లు మాట్లాడుతూ గిరిజనులకు,ఆదివాసీ ప్రజలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి తమను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నేత చంద్రబాబు నాయుడు అన్నారు.అయిన అక్రమ రిమాండ్ మరియు ఆయనకు జైల్ లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం కక్ష సాదింపు చర్యలు కావా ? సీఎం జగన్ పై 30 పైగా కేసులు నమోదు అయిన నేడు బెయిల్ పై దర్జాగా తిరుగుతున్న సీఎం జగన్ అన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ దృరదృష్టి ఉన్న గొప్ప పరిపాలన దక్షులు అన్నారు.వ్యవస్థను ఎన్నో రోజులు ప్రభావితం చేయలేరని అక్రమ రిమాండ్ ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.సీఎం జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగన్ని ప్రజాస్వామ్యన్ని ధిక్కరిస్తు చంద్రబాబు నాయుడు కు అవినీతి ఆరోపణల పేరుతో రిమాండ్ కు పక్కకు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను తన రాజ్యాంగ వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తు తన అధికారగణం తో A 37 నిందితుడు గా ఉన్న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం అన్నారు. చంద్రబాబుపై దుష్ ప్రచారం ప్రజలు నమ్మరు అన్నారు. ప్రజలు మేధావులు గమనిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి వ్యక్తులకు వత్తాసు పలుకుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు నిర్వీర్యం చేస్తున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యం అన్నారు.రాజకీయ నేతలు ఎన్నికల సమయంలోనే పార్టీలు అని అధికారంలోకి వచ్చిన వారు తమ పాలన లో సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని,రాజ్యాంగం విలువలు కలరాసే నేతలను వారిని రాజకీయలకు భవిష్యత్తు లో దూరంగా ఉంచాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయనికి బాటలు వేసిందని దానికి ఎస్సి ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అండగా ఉంటామని అన్నారు.

అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు తలారి. శ్రీనివాసరావు హైదరాబాద్ అన్ని ఐటీ జోన్స్ మరియు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ ల్లో సీబీఎన్ మద్దతు ఉంటామని, ఫాదర్ ఆఫ్ హైదరాబాద్, గా నూతన హైదరాబాద్ కు బాటలు వేసిన రూపశిల్పి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా అయిన అరెస్ట్ నిరసనగా నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ రవి కిరణ్,మహేష్,అనిల్, మహేందర్, వెంకటేష్, ప్రేమ్ కుమార్ ,మధు, సతీష్, దుర్గం వెంకన్న,స్వరూప్, విక్రమ్,రాజు,రాము, గోపీ, పిజి, పీహెచ్డీ విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ లో చేరిన ఇస్నాపూర్, పోచారం బీజేపి కార్యకర్తలు

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పటాన్చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్, పోచారం గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మతతత్వ, విభజన రాజకీయాలకు పెట్టింది పేరైన బిజెపి పార్టీ, అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచే కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన యువకులందరికీ సమచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీకాంత్, షకీల్, మోయిన్, అంజి బాబు, హాశం, అజ్మత్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.



# జాతిని జాగృతం చేయాలి

- జాతి కోసం 40 సంవత్సరాలుగా పోరాటం గొప్ప విషయం..
- జాజుల శ్రీనివాస్ గౌడ్..

**ముషీరాబాద్,విశాల భారతి:** జాతిని జాగృతం చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అత్యంత పేదరికం నుండి వచ్చి జాతి కోసం 40 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. గణేష్ చారి జన్మదినం సందర్భంగా దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గణేష్ చారి కి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అంచెలంచెలుగా స్వయంకృషి తో ఎదిగిన నాయకుడని, తన అవసరాలను పక్కనపెట్టి విశ్వకర్మ జాతి ప్రయోజనాలతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి గణేష్ చారి అని పేర్కొన్నారు. సుదీర్ఘ కాల రాజకీయ ప్రస్థావన ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తో మొదలై నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరకు వారితో కలిసి పని చేశారని కొనియాడారు. ప్రస్తుతం జరుగుతున్న బీసీ ఉద్యమంలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర పోషిస్తూ బిసి కులాలను బీసీలను సంఘటితం చేస్తున్నారని ఆయన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.

అనంతరం కుందారం గణేష్ చారి మాట్లాడుతూ జాజూల శ్రీనివాస్ గౌడ్ నిస్వార్థంగా ఏ రాజకీయ పార్టీలకు కొమ్ము కాయకుండా జాతి ప్రయోజనాల కోసం పోరాడుతున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర దేశ స్థాయి వరకు పోరాటం తీసుకెళ్లారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కనకాల శ్యాం కుమార్, తాటికొండ విక్రమ్ గౌడ్,మాధవి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ కలెక్టర్ ను కలిసిన కుందారం..

**అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు...**

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి నుండి హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం కు డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీనారాయణ (ఐఏఎస్) బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి నేతృతంలో బీసీ సంఘాల నాయకులు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం కు వెళ్లి డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గణేశ్ చారి మాట్లాడుతూ హైదరాబాద్ లోని విశ్వబ్రాహ్మణుల సమస్యలు బాగోగులు తెలుసుకొని రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా వారికి అండగా ఉంటూ ఆదుకుంటానని హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా జాతి కోసం విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం పాటుపడడం గొప్ప విషయమని కొనియాడారు. కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి రాల బండి విష్ణు చారి, కొల్లూరు శ్రీనివాస్, రమేష్, బ్రహ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమంగా డబ్బులు, మద్యం తరలించకుండా నిఘా ఉంచాలి

మేడ్చల్, విశాలభారతి: తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అక్రమంగా డబ్బులు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, డీసీపీ జానకీ, తో కలిసి జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల నోడల్ అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎక్సైజ్ శాఖ పోలీసు శాఖ, లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకువెలితే సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేని పక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండా పాటించాల్సిన బాధ్యత ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్ళడం కానీ, మద్యం తరలించడం కానీ చేయకుండా పటిష్ట బందోబస్తు, నిఘా ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో డబ్బులకు సంబంధించి నిబంధనల మేరకు తీసుకెళ్ళాలని అలా కాకుండా అతిక్రమించినట్లయితే వాటిని సీజ్ చేయాలని అందుకు సరైన ఆధారాలు ఉన్నట్లయితే తిరిగి వారికి అప్పగించాలన్నారు.

ప్రజలు కూడా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకెళ్ళరాదని సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య కోరారు. అలాగే అక్రమంగా మద్యం తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటేనే వదిలిపెట్టాలని లేనట్లయితే వాహనాలు, మద్యం సీజ్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేసి ప్రశాంత వాతావరణంలో జిల్లాలో ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పని చేయాలని సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో జిల్లాలోని నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, పోలీసు శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రామచంద్రాపురంలో 21న బతుకమ్మ

**23న దసరా పండుగ, రావణ దహనం**

**పటాన్ చెరువిశాలభారతి :** రామచంద్రాపురంలో బతుకమ్మ, దసరా పండుగ తేదీలను ఖరారు చేశారు. కార్పొరేటర్ పుష్ప నగేష్ అధ్యక్షతన గురువారం మందుములలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్ని కులస్థులు, పుర ప్రముఖులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21న బతుకమ్మ, 23న దసరా పండుగ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఆలయ పంతులు బాలకృష్ణ పాల్గొన్నారు. 21న సాయంత్రం 5:00 గంటలకు బతుకమ్మ, దసరా పండుగ, సాయంత్రం 5:15 నిమిషాలకు జమ్మి పూజ, సాయంత్రం 6:30 గంటలకు రామచంద్రపురం సండే మార్కెట్ లో రావణదహనకాండ నిర్వహించేందుకు అందరి సమక్షంలో నిర్ణయించినట్లు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, టౌన్ ప్రెసిడెంట్ ఆలూరి గోవింద్, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్, కారికే సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, సోను గౌడ్, మావీన్ గౌడ్, బేకు యాదయ్య, కరికే యాదయ్య కురుమ, నర్సింహా రెడ్డి, మహేందర్ రెడ్డి, ఐలేష్ యాదవ్, ఎల్వర్తి మల్లేష్, మంగలి కుమార్, చాకలి నర్సింహా, గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేష్, పెరిగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ యువ నాయకుడు జెన్న రాజు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెన్న రాజు గురువారం నాడు బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. మల్లారెడ్డి అక్రమంగా సంపాదించిన అక్రమ సొమ్ముతో ధన ప్రవాహాన్ని ఏరులై పాటించాలని చుస్తున్నాడని జన ప్రవాహం ముందు ధన ప్రవహాం దేనికి పనికి రాదానే విషయాన్ని నిజం చేయాలని పిలుపునిచ్చారు.

# మేడిపల్లిలో నకిలీ పోలీస్ అవతారం ఎత్తిన వ్యక్తి అరెస్టు..



మేడిపల్లి,విశాలభారతి: మేడిపల్లి పీఎస్ పరిధిలో నకిలీ పోలీస్ అవతారమెత్తి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. మారుడి మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నకిలీ పోలీసు అవతారం ఎత్తిస్పా సెంటర్ యజమాని వద్ద డబ్బులు డిమాండ్ చేయడంతో మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని వద్ద ఉన్న ఎయిర్ పిస్తోల్ను స్వాధీనం చేసుకొని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తీరొక్క పూల పండగ..

# బతుకమ్మ పండగ

### తెలంగాణలో షురూ కానున్న సంబురాలు

**షాద్ నగర్,విశాలభారతి:** బతుకమ్మ అనగానే.. తెలంగాణ ప్రజలకు ఓ ప్రత్యేకమైన పండగ. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా... పూలను పూజించే పండగ ఒక్క తెలంగాణలో మాత్రమే కనిపిస్తోంది. తొమ్మిదిరోజులపాటు ఈ పండగను చేసుకుంటారు.

దేశంలో ఎన్నో పండుగలు ఉన్నాయి. ఇందులో సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసే వాటికి మనదేశంలో విశిష్ట స్థానం ఉంది. ఇక మన తెలంగాణ రాష్ట్రంలో కూడా వివిధ రకాల పండుగలు జరుపుకుంటాం. అందులో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉంటుంది. తెలంగాణ అంటేనే బతుకమ్మ... బతుకమ్మ అంటేనే తెలంగాణ అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పండుగ నిర్వహిస్తోంది.

ప్రకృతిలో సూర్యచంద్రులను కొలిచిన విధంగానే వివిధ రకాల పూలను కొలిచే పండుగ మన రాష్ట్రంలో కొనసాగుతోంది. తీరొక్క రంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను పాట రూపంలో పాడుతూ బతుకమ్మను కొని ఆడతారు. ఆడబిడ్డలను ఇంటికి పిలుచుకొని కుటుంబమంతా సంబరాలు చేసుకుంటారు. బతుకమ్మ ఒక సామాజిక ఉత్సవం. మత, వర్గ, కుల, వృత్తి, ప్రాంత సంప్రదాయాలకు అతీతంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ వారసత్వాన్ని ప్రపంచానికి చాటింది. అశ్వయుజ అమావాస్యనాడు ఎంగిలి పూల పేరుతో ఎంగిలికాని పూలతో పేర్చిన బతుకమ్మతో మొదలై... తొమ్మిది రోజులు కొనసాగి దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మతో పూర్తవుతుంది. ప్రకృతిలో లభించే అన్ని రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆడ మగ వయోభేదం లేకుండా ఈ పండుగలో పాలుపంచుకుంటారు.

తెలంగాణలో బతుకమ్మ పండగకు ఉన్నంత ప్రాముఖ్యత మరే పండగకు ఉండదు. భాద్రపద అమావాస్య నుంచి దుర్గాష్టమి వరకు అంటే తొమ్మిది రోజులపాటు వేడుకలు నిర్వహిస్తారు. ఒక్కోరోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కో బతుకమ్మను పేరుస్తూ.. ఊరూవాడా ఏకమై పండగ చేసుకుంటారు.

**మొదటి రోజు ఏం చేస్తారు**

ఈ పూల పండగ భాద్రపద అమావాస్యతో మొదలు పెడతారు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి పూలు, చామంతి.. ఇలా రకరకాల పూలతో బతుకమ్మను పేరుస్తారు. మొదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారు.



మొదటి రోజున.. అమ్మకు తులసి ఆకులు, వక్కలు నైవేద్యంగా సమర్పిస్తారు.

**రెండో రోజు**

ఇక రెండో రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మ అని పిలుస్తారు. ఇది అశ్వయుజ మాసం మొదటి రోజైన పాడ్యమి రోజున నిర్వహిస్తారు. చప్పిడిపప్పు, బెల్లం, అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు.

**మూడో రోజు..**

మూడో రోజు బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మ అంటారు. ఈరోజున ముద్దపప్పు, బెల్లం, పాలు, ఇతర పాల పదార్థాలతో అమ్మకు నైవేద్యం సమర్పిస్తారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు.

**నాలుగో రోజు..**

బతుకమ్మ పండుగలో నాలుగో రోజున నానబియ్యం బతుకమ్మను చేస్తారు. అంటే నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం వంటివి అమ్మవారికి సమర్పిస్తారు.

**ఐదో రోజు..**

ఐదోరోజు అట్ల బతుకమ్మ అంటారు. ఈరోజు అట్లు(దోసలు) తయారు చేస్తారు. అమ్మకు నైవేద్యంగా పెడతారు.

**ఆరో రోజు..**

ఈరోజు బతుకమ్మను అలిగిన బతుకమ్మ అంటారు. ఎలాంటి నైవేద్యం కూడా పెట్టరు.

**ఏడో రోజు..**

ఏడో రోజును వేపకాయల బతుకమ్మ అని పిలుస్తారు. సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి.. నూనెలో వేయిస్తారు. అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు.

**ఎనిమిదో రోజు..**

ఈరోజును వెన్నముద్దల బతుకమ్మ అని పిలుస్తారు. నువ్వులు, వెన్నముద్ద, బెల్లంలాంటి పదార్థాలు అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు.

**తొమ్మిదో రోజు..**

తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ. చాలా ముఖ్యమైన రోజు. ఇదే రోజు అశ్వయుజ అష్టమి.. దుర్గాష్టమి. సద్దుల బతుకమ్మను పెద్ద బతుకమ్మ అని కూడా పిలుస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, లెమన్ రైస్, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం అమ్మవారికి సమర్పిస్తారు.

సద్దుల బతుకమ్మ చివరి రోజు.. బతుకమ్మను పేర్చి ఆడిపాడతారు. అనంతరం బతుకమ్మను తల మీద పెట్టుకుని ఊర్లో చెరువు వరకూ ఊరేగింపుగా వెళతారు. పాటలు పాడుతూ.. బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేస్తారు. తర్వాత తెచ్చుకున్న ప్రసాదం అందరికీ పంచిపెట్టుకుంటారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

### శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో అడి పాడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

శేరిలింగంపల్లి,విశాలభారతి:
కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని గురువారం ఘనంగా బతుమ్మ వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా స్కూల్ రంగు రంగుల, పూలతో బతుకమ్మ ను పేర్చి ఉత్సహంగా సంప్రదాయ వస్త్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కలిసి పాటలు పాడి బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు భవాని,ఉపాధ్యాయుడు రాజు, విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### పాల్గొన్న గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు పట్టణం శాంతినగర్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు సహకారంతో ప్రిన్సిపల్ దీప దేవానంద్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ బతుకమ్మ వేడుకలకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మాధవి, టౌన్ జనరల్ సెక్రటరీ అరుంధతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మలను ఒక దగ్గర చేర్చి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు ఇష్టమైన పండగలలో ముఖ్యమైన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో బతుకమ్మ ఆటడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికి బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే దీప దేవానంద్ గౌడ్ మాట్లాడుతూ... మా పాఠశాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరికి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తరపున బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.